Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

నవంబర్ : 13 బుధవారం సంపుటి : 28 సంచిక : 269

# వెలిగొండ ప్రాజెక్టు పై మళ్ళీ ఆశలు చిగురించాయి



### - బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి

(అగ్ని ప్రతినిధి, విజయవాడ) పశ్చిమ ప్రకాశం జిల్లాకు జీవనాడి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు ఎన్డీఏ ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా రూ. 445 కోట్ల రూపాయల నిధులు వెలిగొండ కు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. నిధుల కేటాయింపు పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి అని డా. ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి నిమ్మల రామానాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెలిగొండ పూర్తికి ఎన్డీఏ ప్రభుత్వం చిత్త శుద్ధితో వ్యవహరిస్తుందని.. అందులో భాగంగా ప్రజలకు చెప్పిన విధంగానే బడ్జెట్ లో నిధులు వెచ్చించిందని వెల్లడించారు. గత వైకాపా ప్రభుత్వం పనులను నిర్లక్ష్యం చేసిందని తెలిపారు సీఎం చంద్రబాబు కృషితో నేడు ఈ ప్రాజెక్టు పూర్తయ్యే ఆశలు ప్రజల్లో చిగురించాయని అన్నారు.. గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా వెలిగొండ ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదన్న ఏలూరి.. పైపెచ్చు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు హడావుడిగా పనులు పెండింగ్ లో ఉండగానే 2లో



# మెడికల్ కాలేజీ నిర్మాణం కొనసాగించాలి

### - బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి ని కోరిన కృష్ణారావు

అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 12): మార్కాపురం లోని మెడికల్ కాలేజీ నిర్మాణం కొనసాగించాలి అని బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి ని కోరారు. మంగళవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి ని, పివి కృష్ణారావు కలిసి పలు సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆగిపోయిన మార్కాపురం మెడికల్ కళాశాల పనులు పూర్తి చేసి ప్రజలకు 2లో

### అయ్యప్ప స్వామి ఆలయం వీధిలో


# ఆక్రమణల తొలగింపు






2లో

# ఇది మోసపూరిత బడ్జెట్



### - జిల్లా కు బడ్జెట్ వల్ల ప్రయోజనాలు శూన్యం

అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 12): రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టిన  బడ్జెట్ వల్ల ప్రకాశం జిల్లా కు ఒరిగింది ఏమీలేదు అని దర్శి ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి విమర్శించారు. ఈ బడ్జెట్ జిల్లా ప్రజల ఆశలపై నీళ్ళు చల్లింది అని ,ఇది కేవలం అంకెల గారడి మాత్రమే అని దుయ్యబట్టారు. మంగళవారం ఆయన బడ్జెట్ పై మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పశ్చిమ ప్రాంత వర ప్రదాయిని అయిన వెలుగొండ ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించక పోవడం దుర్మార్గం అని అన్నారు.

మార్కాపురం లో  నిర్మాణంలో ఉన్న  మెడికల్ కాలేజీ కి నిధులు ఏవి? అని ప్రశ్నించారు. ఎలక్షన్స్ లో దొనకొండ ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఆ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని , ప్రస్తుతం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఏటువంటి నిధులు కేటాయించలేదు అంటే మీరు ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. అలాగే ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు నిధులు ఎక్కడ అని అన్నారు. తల్లికి వందనం కు,అన్నదాత సుఖీభవ కు నిధులు ఎక్కడ అని అడిగారు. వెలుగొండ ప్రాజెక్టు నిధులు కేటాయించక పోవడం, దొనకొండ లో పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగులకు ఉపాధికి నిధులు శూన్యం అని విమర్శించారు.

## వెలిగొండ ప్రాజెక్టు పై మళ్ళీ ఆశలు చిగురించాయి

మొదటి పేజి తరువాయి

ప్రారంభించారని చెప్పారు.. ప్రజలకు వాస్తవాలు తెలుసు గనుకనే వైకాపాను ఓడించారని గుర్తు చేశారు.. వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ ప్రాంత వాసులకు సీఎం చంద్రబాబు ఆశాదీపం లా కనిపించారు.. గతంలో చంద్రబాబు చేతుల మీదుగానే వెలిగొండ కు తొలుత శంకుస్థాపన జరిగిందని.. మళ్ళీ ఆయన చేతుల మీదుగానే ప్రారంభానికి నోచుకోవడం చారిత్రాత్మక విషయం అన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి నిధులు కూడా వీలైనంత త్వరగా విడుదల చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపాలని డాక్టర్ ఏలూరి ప్రభుత్వాన్ని కోరారు.

## మెడికల్ కాలేజీ నిర్మాణం కొనసాగించాలి


మొదటి పేజి తరువాయి

అందుబాటు లోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి ఆర్‌ఆర్ ప్యాకేజీ విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విధంగా మార్కాపురం జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు కూటమి ప్రభుత్వం లో భాగస్వామిగా బీజేపీ నుంచి వత్తిడి తేవాలని కోరారు.

## అయ్యప్ప స్వామి ఆలయం వీధిలో ఆక్రమణల తొలగింపు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 12) :పట్టణం లోని అయ్యప్ప స్వామి ఆలయం వీధిలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం మంగళవారం ఉదయం చేపట్టారు. పట్టణ ఎస్ఐ సైదు బాబు నేతృత్వంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మునిసిపల్ కమీషనర్ నారాయణ రావు పర్యవేక్షణలో రహదారి ఆక్రమణల తొలగింపు ప్రక్రియ కొనసాగింది. ఇక రాజాజీ వీధి, నాయుడు బజార్, తేరు బజార్ లలో స్వయంగా షాపుల యాజమాన్యం ఆక్రమణలు తొలగించే పనిలో పడ్డారు. ఆక్రమణల తొలగింపు తో రహదారులు విశాలంగా కనిపిస్తున్నాయి. అధికారుల చర్యల పట్ల జనం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




## వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన సిపిఎం నేతలు



అగ్ని న్యూస్, దోర్నాల (నవంబర్ 12) : దోర్నాల మండలం లోని కొత్తూరు సమీపంలో ఉన్న వెలుగొండ ప్రాజెక్టు సొరంగాలను సిపిఎం నేతలు మంగళవారం సందర్శించారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, వై.వెంకటేశ్వరరావు, హనీఫ్, కొండారెడ్డి, తదితరులు ప్రాజెక్టు ను పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు కేటాయించకుండా పనులు ఎలా పూర్తి చేస్తుంది అని అన్నారు.

## నేడు జరిగే తెప్పోత్సవాన్ని విజయవంతం చేయండి



– శాశ్వత ఉభయదాత డా.కనకదుర్గ

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 12): నేడు నిర్వహించే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తెప్పోత్సవాన్ని తిలకించి విజయవంతం చేయాలని తెప్పోత్సవ శాశ్వత ఉభయదాత డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ కోరారు. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో గల పుష్కరిణి నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరుగునని కనకదుర్గ తెలిపారు. మార్కాపురం, పరిసర ప్రాంత ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తెప్పోత్సవం శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ స్వామివారు పుష్కరిణిలో విహరించునని, భక్తులంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తెప్పోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 12): కార్తీక మాసంలో వచ్చే చిలుకు ద్వాదశి సందర్భంగా మార్కాపురంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి పుష్కరిణిలో నేడు తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లను సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఆలయ ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, సిఐ సుబ్బారావు,పట్టణ ఎస్ఐ సైదు బాబు లతో కలిసి అక్కడి ఏర్పాట్లు బందోబస్తు గురించి చర్చించారు.

## ఉపాధి హామీ పథకం సిబ్బంది నిరసన



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 12): పర్చూరు లో ఉపాధి హామీ పథకం ఏపీఓ పై జరిగిన దాడిని ఉపాధి హామీ పథకం సిబ్బంది ఖండించారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏపీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవరత్నం కోరారు. మంగళవారం సిబ్బంది కొద్దిసేపు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో జీవరత్నం, కార్యాలయ సిబ్బంది సుభద్ర, శ్రీ లక్ష్మీ, కాశి, అబ్రహం, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.







## జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సైదా




అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 12): జిల్లా ఎస్ పి ఏ ఆర్ దామోదర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు షేక్ సైదా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ తో జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యలపై, అలాగే కారుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినిపై అత్యాచార యత్నానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వారు కోరారు. దీనికి ఎస్పీ సానుకూలంగా స్పందించి విచారణ జరుగుతుందని వెంటనే దోషుల అరెస్ట్ చేస్తామని వారు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. సైదా తో పాటు జిల్లాకు చెందిన దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పాలపర్తి విజేశ్ రాజు, పార్టీ సీనియర్ నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైనం మధు, మైనార్టీ నాయకులు కరీముల్లా తదితరులు ఎస్పీని కలిశారు.

# అక్రమ మద్యం పట్టివేత





అగ్ని న్యూస్,కంభం (నవంబర్ 12): మండలం లోని తురిమెళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం అక్రమ మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తిని కంభం ఎస్సై బి. నరసింహారావు అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి వద్ద నుండి 15 (180ఎంఎల్) మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరసింహారావు వెల్లడించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎవరైనా బెల్టు షాపులు నిర్వహించిన, అక్రమ మద్యం అమ్మినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొలుకుల, గొల్లవిడిపి లో పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్12): మండలంలోని కొలుకుల, గొల్లవిడిపి గ్రామాల లోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది, ప్రత్తి,మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. వి. శేషరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కంది కల్లె దశలో ఉన్నందున కంది యొక్క చిగుర్లను ఒక అడుగు మేర కత్తిరించవలెనని,ఇలా చేయడం వలన పైరు ఎదుపుగా పెరిగి, కాయ తొలుచు పురుగును నివారించవని వివరించారు. అదేవిధంగా తప్పనిసరి అయితే మొగ్గ దశలో పురుగు యొక్క గుడ్లను గుర్తించిన వెంటనే 5 % వేప నూనె, క్లోరోపైరీఫాస్ 2.5మి.లీ లేక క్వినాల్ ఫాస్ 2యం ఎల్/లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల పురుగులను అరికట్టవచ్చును అని వివరించారు. అలాగే మిరప పంటలో కొమ్మ ఎండు తెగులు అధికంగా ఉండటం గమనించటం జరిగిందని నివారణకు ప్రోపినెబ్ 2గ్రా లేక డైఫెనకోనజోల్ 0.5 మి.లీ లేక అజాక్సిస్ట్రోబిన్ 1మి.లీ లేక పైరాక్యులోస్ట్రోబిన్,మెటీరం 3గ్రా లేక ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ ,టేబుకొనజోల్ 0.8గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్. మాల్యాద్రి రెడ్డి ,డి.ధనేశ్వర నాయక్, ఆయా గ్రామ విఏఏ లు షేక్ మస్తాన్ వలీ, పి.పార్వతి బాయ్, మార్కెట్ సిబ్బంది శ్రీనివాసరెడ్డి ,రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపీలో ఆ బీచ్‌లకు వెళ్ళాలంటే ప్రవేశ రుసుం కట్టాల్సిందే !



(అగ్ని ప్రతినిధి,అమరావతి)ఏపీలో ఉన్న ఐదు బీచ్ లలో ప్రవేశ రుసుం వసూలు చేసేందుకు ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం వచ్చే జనవరి నుంచి సూర్యలంక, రామవరం, రుషికొండ, కాకినాడ, మైపాడు బీచ్‌లలో ప్రవేశ రుసుం వసూలు చేయాలని భావిస్తోంది. ఈ విషయంపై పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ క్లారిటీ ఇచ్చారు. బీచ్‌లను పర్యాటక కేంద్రాలుగా తయారు చేస్తామని, వాటి నిర్వహణ కూడా ముఖ్యమన్నారు. రూ.20-25 ప్రవేశ రుసుం వసూలుపై ఇంకా స్పష్టత లేదన్నారు.

## పోతలపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 12): మండలం లోని పోతలపాడు, గానుగపెంట గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి టి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ సీజన్ నందు సాగుచేసిన పంటలను 17.11.2024 నుండి అన్ని రైతు సేవా కేంద్రంల నందు ఈ పంట నమోదు చేయటం జరుగుతుందనీ, సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా సంబంధిత రైతు సేవ కేంద్రం నందు ఈ పంట చేయించు కోవాలని కోరారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు.అలానే పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయుట పై అవగాహన కార్యక్రమంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలైన అయిన శనగ, మినుము, కంది, పెసర, అలసంద, సజ్జ, కొర్ర పంటలను సాగు చేసుకోవాలని, వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరలు, భూసారం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని రైతులకు సూచనలు ఇచ్చారు.అనంతరం క్షేత్ర సందర్శనలో మినుము పంటలలో సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షేక్.ఖాసీమ్ వలి, వీఆర్వో గానుగపెంట, గ్రామ సహాయక సిబ్బంది ముని కాశయ్య, బాబు, మనోజ్, శ్వేత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జనవరి 13 నుంచి మహా కుంభమేళా..!



(అగ్ని ప్రతినిధి, ఉత్తరప్రదేశ్)12 ఏళ్లకోసారి నిర్వహించే మహా కుంభమేళాకు యూపీలోని ప్రయాగ రాజ్ సిద్ధమవుతోంది.వచ్చేఏడాది జనవరి 13(పుష్య పూర్ణిమ) నుంచి ఫిబ్రవరి 26 (శివరాత్రి) వరకు వైభవంగా కొనసాగనుంది. హరిద్వార్,నాసిక్, ఉజ్జయిని లలోనూ కుంభమేళా ను జరపనున్నారు. దేశవిదేశాల నుంచి లక్షలాదిమంది ప్రజలు, వేలాది మంది సాధువులు,అఘోరాలు రానుండటం తో అధికారులు ఇప్పటి నుంచే ఏర్పాట్లు మొదలు పెట్టారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# డ్రోన్ల తో గంజాయి పై యుద్ధం.... బాబు సక్సెస్





(అగ్ని ప్రతినిధి,అమరావతి)కొద్ది రోజుల క్రితం అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024ను ఏపీ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. డ్రోన్ల టెక్నాలజీ ఓ గేమ్ ఛేంజర్ అని, డ్రోన్ల సాయంతో రౌడీ షీటర్లకు, అసాంఘిక శక్తులకు చంద్రబాబు ఛాలెంజ్ విసిరారు.డ్రోన్ల ద్వారా విజిబుల్ పోలీసింగ్ తగ్గిస్తామని, ఇన్విజిబుల్ పోలీసింగ్ ద్వారా అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్ల ఆట కట్టిస్తామని అన్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు విజన్ ను ఏపీ పోలీసులు రియాలిటీలో చేసి చూపించారు.డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి గంజాయి పంటను ఏపీ పోలీసులు ధ్వంసం చేసిన వైనం చంద్రబాబు విజన్ కు తాజా నిలువెత్తు తార్కాణంగా నిలిచింది.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీగా సాగు చేస్తున్న గంజాయి పంటను డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి ఏపీ పోలీసులు ధ్వంసం చేశారు. డ్రోన్ అడ్వాన్స్ డ్ టెక్నాలజీని ఉపయోగించిన అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు%ౌ%5 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న గంజాయి పంటను గుర్తించారు. జీ మాడుగుల మండలంలోని దేగలరాయి గ్రామంలో గుర్తించిన ఆ గంజాయి పంటను పోలీసులు తగులబెట్టారు. ఆ గంజాయి పంటను పండిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

తాజా ఘటన నేపథ్యంలో చంద్రబాబుపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. టెక్నాలజీని వాడడంలో, ఆ టెక్నాలజీని సమాజహితం కోసం ఉపయోగించడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటారని నెటిజన్లు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. విజన్ 2020 అంటూ ఆనాడు ఐటీ రంగంలో జరగబోయే డెవలప్ మెంట్ ను చంద్రబాబు 20 ఏళ్ల ముందే గుర్తించారని, అదే తరహాలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం గురించి విజన్ 2047 అంటూ చంద్రబాబు 20 ఏళ్ల ముందే చెప్పారని అంటున్నారు. అమరావతిని డ్రోన్ క్యాపిటల్ చేస్తే ప్రపంచం మొత్తం ఏపీవైపు చూస్తుందని చెబుతున్నారు.

## డాక్టర్ మొర్రి పిచ్చయ్య కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం




అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 12): మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పొదిలికొండ పల్లెలో స్కూల్ అసిస్టెంట్( హిందీ) ఉపాధ్యాయులుగా పని చేయుచున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్య కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ల చేతుల మీదుగా సోమవారం విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్లో జాతీయవిద్యా దినోత్సవ సందర్భంగా ప్రధానం చేయడం జరిగింది.ఈ అవార్డులో భాగంగాసీల్డ్, ప్రశంసా పత్రం, మెడల్, ప్రైజ్ అమౌంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి. పిచ్చయ్య ను పలువురు విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, బంధు-మిత్రులు, శ్రేయోభిలాషులు, యూనియన్ నాయకులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు. వీరి శిష్యులు ఈయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తన తల్లిదండ్రులకు, సోదరులకు, గురువులకు అంకితం అన్నాడు. తనకు రాష్ట్రస్థాయి అవార్డు రావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ అవార్డు రావడానికిసలహాలు, సూచనలు, సహకారాన్ని ఇచ్చి ముందుకు నడిపిన మిత్రులకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



## 13 న జరిగే మహా సత్సంగానికి అందరూ ఆహ్వానితులే!



### - ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 12): పట్టణం లోని అక్కి పుల్లారెడ్డి స్వగృహం నందు బేస్తవారిపేట మండల అధ్యక్షులు వేగినాటి ఓసూరారెడ్డి చేతుల మీదుగా మహా సత్సంగం గోడ పత్రాలు విడుదల చేయడం జరిగింది. 13 వ తేదీ సాయంత్రం విజయవాడలోని బబ్బూరి గ్రౌండ్స్ పున్నమి ఘాట్ భవానిపురం విజయవాడ నందు మహా సత్సంగం నిర్వహిస్తున్నారని అందరూ ఆహ్వానితులేనని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, సంఘ సేవకులు బి య స్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు సద్గురువులు పరమ పూజ్య రవిశంకర్ గురూజీ హాజరై గానము జ్ఞానము ధ్యానము చేపిస్తారనీ పాల్గొనే ప్రతి ఒక్కరు ఆశీర్వాదాలు పొందాలన్నారు కనివిని ఎరుగని రీతిలో జరుగుతుందని తెలిపారు. గిద్దలూరు నుండి పాల్గొనే ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ప్రజలు పాసుల కోసం 9441932390 నెంబర్ కు ఫోన్ చేయాలని బి యస్ నారాయణ రెడ్డి తెలిపారు.

## ప్రత్తి, మిరప పంటల రైతులు సలహాలు పాటించాలి

### - ఏ.ఓ దేవిరెడ్డి




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 12): మండలం లోని గోగులదిన్నె, వేములకోట గ్రామాలలో ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి, గ్రామంలోని మోర నారాయణ రెడ్డి అనే రైతు కు చెందిన మిరప పొలం ను పరిశీలించి రైతులకు, మిరపలో ఆశించు రసం పీల్చు పురుగులు, వాటి నివారణ చర్యల గురించి తెలిపారు. వేములకోట గ్రామంలో ప్రత్తి పంటను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. గోగులదిన్నె, వేములకోట సచివాలయం దగ్గరలో గ్రామ సభ నిర్వహించి మిరప, ప్రత్తి పంటల సస్యరక్షణ చర్యలపై రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రబీలోమినుము, మిరప, వరి, మొక్కజొన్న, జొన్న, శనగ వంటి పంటలు సాగు చేసే రైతులే బీమా చెల్లించాలని తెలిపారుగోగులదిన్నె గ్రామంలో పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు కంది, మినుము, కొర్ర, సజ్జలు, శనగ, పెసర, బొబ్బర్లువంటి పైర్లు సాగు చేసుకోవాలని తెలియజేసారు. వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరల వలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని ఆయన రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోగులదిన్నె, టిడిపి నాయకులు కాశిరెడ్డి వేములకోట వీ.ఏ.ఏ లు సిబ్బంది శివ కుమార్, మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.



# ఆక్రమణ లో 55.21 ఎకరాల పశువుల మేత భూమి

## - పట్టించుకోని అధికారులు



(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)జిల్లా లోని కొనకనమిట్ల మండలం కాట్రగుంట గ్రామపంచాయతీ పరిధిలోని 55 ఎకరాల పశువుల మేత భూమి ఆక్రమణకు గురైంది. పలు గ్రామాలలోని ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు తదితర మూగజీవాలు మేయుటకు ఎఫ్.ఎల్.ఆర్. రికార్డు దాఖలాలు కొంత భూమిని పశువులకు మేతగా కేటాయించారు. 2015 సంవత్సరములో కొందరు రాజకీయ పలుకుబడి తో పశువుల మేత భూమి ని తమ పేరున ఆన్లైన్లో ఎక్కించుకున్నారు. విషయము తెలుసుకున్న కాట్రగుంట ప్రజలు, సదరు వ్యక్తుల మీద అక్రమంగా ఆన్లైన్ చేసిన భూములను తొలగించాలని పలుమార్లు రెవిన్యూ కార్యాలయం వద్ద మూగ జీవాల తో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా స్పందన కార్యక్రమంలో అనేకసార్లు అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు. అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, సుమోటోగా జేసీ కోర్టులో విచారణ జరిపి, సదరు వ్యక్తుల పేరు మీద ఉన్న భూమిని రెవెన్యూ రికార్డులు, ఆన్లైన్లో తొలగించి, పశువుల మేత బీడు భూమి గా ఉంచమని గత ఏడాది డిసెంబర్ 20 న తహశీల్దార్ కు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ దానిని రద్దు పరచకుండా అప్పటి కొనకనమిట్ల తహశీల్దారు, కొంతమంది రాజకీయ నాయకులతో లాలూచీ పడి రద్దు పరుచుటకు నిరాకరించారు. ఆ తర్వాత కూడా పలు మార్లు జిల్లా అధికారులను కలిసిన ప్రయోజనం లేదు అని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ప్రజలకు అండగా ఉంటున్నందున మా గ్రామంలో ఉన్న పశువుల మేత భూమి విషయంలో కూడా మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం అని వారు పేర్కొన్నారు.

# ఆక్రమణలను గుర్తించేందుకు సర్వే చేపట్టాం



## - సబ్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 12): పట్టణం లోని కాశినాయన కుంటలో ఆక్రమణలను గుర్తించేందుకు సర్వే చేపట్టామని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. ఇప్పటికే ఓ కమిటీని ఏర్పాటు చేశామని 8 ఎకరాలకు పైగా కాశినాయన కుంట విస్తరించి ఉన్న విషయం రిపోర్ట్ లో ఉందన్నారు. 9 సర్వే నంబర్లలో ఆక్రమణలకు గురైనట్లుగా తమకు ఫిర్యాదులు అందాయని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఇప్పటికే సర్వే చేపట్టడం జరిగిందన్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు కలెక్టర్ కు అందిస్తామని మార్కాపురం సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు, తదితరులు పాల్గొన్నారు.



# నోటిసులు ఎందుకు ఇవ్వలేదు ?



## - అధికారులను నిలదీసిన సబ్ కలెక్టర్

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 12): పట్టణం లోని డ్రైనేజీ కాలువలపై అక్రమ బంకులు, రేకులు షెడ్లు నిర్మించారు .వాటిని తొలగించాలని అధికారులు కూడా నోటీసులు జారీ చేసి హద్దులు ఏర్పాటు చేశారు. హద్దులను మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆక్రమణలు తొలగించేటప్పుడు ఆక్రమణదారులకు కచ్చితంగా నోటీసులు ఇవ్వాలని, నోటీసులు ఇవ్వలేదని నోటీసులు లేకుండా ఎలా తొలగిస్తారని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను సబ్ కలెక్టర్ ప్రశ్నించారు. ఆక్రమణదారుల ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా నోటీసులు అందించి సమయం ప్రకారం ఆక్రమణలను తొలగించాలని సూచించారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)